పోయిందికాదు. సాఫీగా నడచిందికాదు. నాకూ రంగికీ రంగంతో ఆరంభిస్తూంది. సంవత్సరమంతా ఇలాగే దౌర్భాగ్యాలతో సాగించాలా ? ఉపాయం ! ఉపాయం ! ఉగాది ! ఉగాది !

రంగి :—అయ్యో ఎంతతొందరపడ్డాను! ఇంత సేపూనిలబడి ఇప్పుడు బోరలాపడ్డాను. అయ్యో ! ఇంతటి అభాసం ఈరోజునే కలగాలా? శ్రీరాములులోనే హంసపదమా? చిక్కులతో వర్షారంభమా? ఇలా తొందరపడ్డానని చెప్పి బ్రతిమాలుదునా? వాలుగలాగు బిఱ్ఱబిగుస్తాడు. చేపతత్వమెరుగని కాపుటింటిపడుచు నంటాడు.

వాని ఊహలలో వాడూ, ఆమెఊహలో ఆమే అలా చిక్కుకొని - ఎంతోలేదు - బారెడుదూరంలో ముఖాముఖి నిలచేఉన్నారు. వారినాల్గుచూపులూ చీకటి కావలా, యీవలా కొట్లాడుతున్నాయి చొరబడడానికి.

రం — గంగులూ !

గంగు :—ఔను ! నేనే ! రంగీ నీవేనా ? నాకు ప్రత్యక్షమయిన దేవతలాగున్నావు-ఎంతపనీ. ఇలారా! నాచేరువగావచ్చి నన్ను గట్టిగా కౌగిలించుకో !

రంగి చేతులు మలినమున్నట్టు చిన్నబోయింది ఆగింది. మనస్సుమలినమన్నట్టు అలాగే ఘ్రాన్పడ్డాడు గంగులు.

రంగి—ఏమిటయింది ?

గంగులు గద్గదిక సవరించుకొని లేని ధైర్యం తెచ్చుకొని, నసుగుడు వదలించి, పెదవులుదడిపికొని "రంగీ! బ్రతిగి బయటబడ్డాను నీమంగళసూత్ర బలం వల్ల. వాడాజానుబాహువు!చేతపెద్దకత్తి జళిపించుచూ వచ్చేడు. (జల్లుమన్న శరీరంతో గంగులును కౌగలించుకొని) "ఇకనిక్కడ నిలువలేము ! రా ! ఇంటికి పోదా" మంది. ఆమె భయంతో వడకుతూంది. ఆతడు దేనిచేతనోగాని వడకుతున్నాడు.

ఇద్దరూ త్రోవలో వానదెబ్బతిన్న బాటసారుల లాగు ఒకేగొడుగునీడను నడస్తూన్న ట్లొండొరుల నంటిపెట్టుకొని నడుస్తూ వడకుతూ ఇల్లుచేరేరు.

రంగి సాహసించి వీథితలుపుతాళం తీయలేదు.

గంగులు అనుమానంగా అరుగుమీద కూలబడి, రంగి నెగాదిగచూచి "రంగీ, నన్నునిందించి లేచిపోతున్నావా ?" అన్నాడు.

రంగి- నేనా? లేచిపోవడమా! ఏమో-ముందుగా నీకథచెప్పు. నాకథ తరువాతచెప్తాను.

రంగీ! నన్నాదుర్మార్గు డడ్డగించుకొని బుంగబుంగెడుచేపలు - ఎంతమంచిచేపలు, చవడలు-బేడిసెలు ఎన్ని ! వెండితునుకల్లాగు మిలమిలా చూచేకళ్ళతో తపతపాఊగే తోకలతో అయ్యో అయ్యో ఒకటా రెండా ? ఎన్నిపట్టేను - ఎన్నిపట్టేను.

రంగి. సరే ? ఏమయింది?

ఇంకేమయింది? నన్ను వెనుకపాటున పట్టుకొని వాడు నా బుంగా రువ్వాకచదురా, బరికా అన్నీలాక్కొని పోయినాడు. చీకటి. ఒంటిగాడిని, ఏంచేయను? ఇట్లొకదానికొకటి హత్తనిగాథ చెప్పేడు గంగులు. ఎదుటింటి దీపపువెలుగులో గంగులుముఖం చూచింది రంగి. వానిముఖాన భయంకంపె దొంగతనమూ, జంకూ తూగుతున్నాయి చూపులు వాడితగ్గి మొక్కపోతున్నాయి.

నిటారుగా నిలచి "అలాగా గంగులూ ! " చిన్న నవ్వు నవ్విందేమో! గంగు లామెముఖం తేరిచూడలేకపోయాడు. అయితే నాకథ చెప్తానువిను.

"బారెడు ప్రొద్దుం"నగానే చేపలబుట్ట వచ్చింది, మా అన్నపంపేడు, మా అమ్మపంపింది. మాలచ్చిగాడు తెచ్చేడు. వండేను. ఆమసాలావాసన ఇల్లుపట్టుకుంది. ఇరుగుపొరుగులకు ప్రాకింది. మన వంటయింటి కిటికీలో ఏదో దూకినట్టు చప్పుడయింది. అటుచూచేను. నల్లని శరీరం మిలమిలామెరుస్తూన్న కళ్లూ,మీసాల క్రౌర్యంతో మొగం, అదీ నన్ను చురాచురా చూచింది. కూర గమగమా వాసనేసింది. గుండె దడదడా కొట్టుకొందినాకు. నమ్మ! గంగులూ. నా కొళ్లు జల్లుమంది. ఆ నల్లపిల్లి

